

కొనసాగుతున్న పోలీసు కవాతు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల ఫలితాలు వెల్లడై రాష్ట్రంలో నూతన ప్రభుత్వ పాలన కొనసాగించేందుకు ఎన్నికైన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణంలో జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం పలు ప్రాంతాల్లో పోలీసుల కవాతు నిర్వహించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా పలు గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది సంయుక్తంగా శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా చేసుకోని ఎస్పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించారు. శాంతిభద్రతలు పరిరక్షణే ధ్యేయంగా సమ స్యాత్మక ప్రాంతాలలో ప్రధాన రహదారులు, కూడళ్లలో పోలీసు కవాతను నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డిఎస్పి, స్థానిక సిఐల పర్యవేక్షణలో జరిగింది.

కవాతు చేపట్టిన పోలీసులు

'ఇద్దరి'కి పట్టాభిషేకం..!

ముఖ్యమంత్రిగా నాలుగో సారి ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు కేబినెట్‌లో జిల్లా నుంచి ఇద్దరికి మంత్రిగా అవకాశం దక్కింది.. బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ నజీర్ అహ్మద్, ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు నగర ఎంఎల్ఎ పి.నారాయణల చేత మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయించారు. జిల్లా వ్యాపితంగా వారి అనుచరులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. సీనియర్ నేత, సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంపై ఆయన అనుచరులు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి రాయల్టీగా ఉన్న నేతలు కాదనడం సరైంది కాదనే బాధను వ్యక్తం చేస్తున్నారు. లకు కీలకమైన శాఖలు ఇస్తారని తెలుస్తోంది..

- 'ఆనం' 'పొంగూరు'లకు అవకాశం
- ఒకరిది సీనియార్టీ..మరొకరది సిన్సియార్టీ
- జిల్లాలో అనుచరుల ఆనందం
- 'సోమిరెడ్డి' అనుచరుల ఆవేదన

మంత్రిగా ప్రమాణస్వీకారోత్సవం చేస్తున్న ఆనం రామనారాయణరెడ్డి

మంత్రిగా ప్రమాణస్వీకారోత్సవం చేస్తున్న పొంగూరు నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

చంద్రబాబునాయుడు నూతన మంత్రి వర్గంలో జిల్లా నుంచి సీనియర్ నేత ఆనం రామ నారాయణరెడ్డి, పి.నారాయణలకు మంత్రి పదవులు దక్కాయి. కొద్ది రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు బుధవారం తెరపడింది. ఉమ్మడి జిల్లా నుంచి విజయం సాధించిన ఎంఎల్ఎలలో సీనియర్ నేత సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు మంత్రి పదవి ఆశించారు. వీరికి నిరాశే మిగిలింది. సుదీర్ఘ చర్చల అనంతరం నారా చంద్రబాబునాయుడు మంగళవారం రాత్రి జాబితా గవర్నర్‌కు అందజేశారు. విషయం తెలుసున్న వెంటనే ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ కుటుంబ సభ్యులు ప్రమాణస్వీకారానికి వెళ్లారు. పి. నారాయణకు మంత్రి పదవి వస్తుందని ఆందరూ ముందుగానే గ్రహించారు. అమరావతి నిర్మాణంలో నారాయణ పాత్ర ఉండడంతో తప్పక పదవి వస్తుందని ఆశించారు. ఆత్మకూరు ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి మంత్రి పదవి ఆశించారు. 1983లో టిడిపితోనే రాజకీయ రంగ ప్రవేశం చేసినా కాంగ్రెస్, వైసిపిలో ఉండి ఇటీవల మళ్లీ టిడిపిలోకి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆనంకు మంత్రి పదవి రాదనే కొందరు భావించారు. ఆయనకు మంత్రి పదవి రావడంతో కొందరి నేతల ఒత్తిడి ఉన్నట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా టిడిపిలోనే కొనసాగుతోన్న సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పదవి వస్తుందని చివరి వరకు ఆశపడ్డారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న సీనియర్ నేతల్లో ఆయన ప్రముఖంగా ఉన్నారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఆయనకు ఎంఎల్‌ఎ టికెట్ ఇవ్వడానికే చంద్రబాబునాయుడు సుముఖత చూపలేదు. మంత్రి పదవిలో కూడా ఆయనకు చుక్కెదురైంది. ఎట్టకేలకు సీనియర్ నేతగా ఉన్న రామనారాయణరెడ్డికే పదవి దక్కింది. మాజీ మంత్రి, నెల్లూరు ఎంఎల్‌ఎ పి.నారాయణకు అందరూ ఊహించిన విధంగానే మంత్రి పదవి దక్కింది. గతంలో పార్టీకి తెరవెనుక సహకారం అందించిన నారాయణ 1998 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2014లో టిడిపి అధికారంలోకి రాగానే ఎంఎల్‌సి ఇచ్చి మంత్రి పదవి ఇచ్చారు. అమరావతి నిర్మాణం, భూసేకరణలో కీలకంగా వ్యవహరించారు. అమరావతి పున:నిర్మాణంలో నారాయణ పాత్ర ఉండడంతో ఆయనకు పదవి వచ్చిందని తెలుస్తోంది. పార్టీకి సిన్సియర్‌గా పనిచేయడంతో ఆయనకు పదవి దక్కింది., సీనియర్‌గా ఆనం రామానారాయణరెడ్డికి అవకాశం దక్కింది. వీరికి మంత్రి పదవి రావడంతో జిల్లా వ్యాపితంగా వారి అనుచరులు సంబరాలు చేసుకున్నారు..

సిన్సియార్టీకి అవకాశం..!

మాజీ మంత్రి పి.నారాయణ టిడిపికి సిన్సియార్టీ నేతగా పేరుంది. ఆయన ఎప్పటి నుంచో టిడిపికి ఆర్థిక సహకారం ఇస్తూ వెనుక నుంచి సహకారం అందించారు. ఆసియాలోనే అతిపెద్ద విద్యావేత్తగా ఉన్న నారాయణకు 1998లో రాజకీయాల్లోకి వచ్చారు. టిడిపి అభిమానిగా కొనసాగారు. 2014లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. టిడిపి అధికారంలో రావడంతో ఎంఎల్‌సి అవకాశం ఇచ్చారు. చంద్రబాబు మంత్రివర్గంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. అమరావతి నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు. 2019లో ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి ఆయన పోటీ చేశారు. అతి తక్కువ ఓట్లతో ఓడి పోయారు. వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు ఆయనను, విద్యాసంస్థలను ఇబ్బందులు పెట్టినా టిడిపిని వీడలేదు. కేసులు పెట్టినా భయపడలేదు. 2024 ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి భారీ మెజార్టీతో గెలిచారు. పార్టీ పట్ల సిన్సియార్టీగా ఉన్న నారాయణకు మంత్రి పదవి దక్కింది.

సిన్సియార్టీకి పట్టం..!

ఆనం రామనారాయణరెడ్డి కుటుంబానికి చరిత్ర ఉంది. 1983లో టిడిపితో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1885లో ఎన్‌టి రామారావు ప్రభుత్వంలో ఆర్అండ్‌బి మంత్రిగా పనిచేశారు. 1989లో రాపూరు ఎంఎల్ఎగా పోటీచేసి ఓడిపోయారు. 1999, 2004లో రాపూరు ఎంఎల్ఎగా గెలిచారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 2009లో ఆత్మకూరు ఎంఎల్ఎగా పోటీచేశారు. ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. 2019లో వెంకటగిరి ఎంఎల్ఎగా గెలిచారు. ప్రస్తుతం టిడిపిలో చేరి ఆత్మకూరు నుంచి పోటీ చేసి గెలిచారు. ఆనం కుటుంబం 80 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉంది. ఎన్‌టి రామారావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కె.రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిల మంత్రివర్గంలో పనిచేశారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో అవకాశం దక్కింది. టిడిపిలో రాజకీయ రంగ ప్రవేశంచేసి, కాంగ్రెస్, వైసిపిలో పనిచేసినా చివరికి సొంత గూటికి చేరారు. జిల్లాలో సీనియర్ రాజకీయ నేతగా ఉన్న ఆనంకు మంత్రి పదవి రావడంపై ఆయన అనుచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా సంబరాలు చేసుకున్నారు.

మంత్రుల బయోడేటా...

పేరు-ఆనం రామనారాయణరెడ్డి
నియోజకవర్గం-ఆత్మకూరు

చదువు-బికాం, బిఎల్.,
కుటుంబం-భార్య, కుమారుడు, కుమార్తె
రాజకీయ అరంగేట్రం-1983 నెల్లూరు ఎంఎల్‌ఎ టిడిపి
కుటుంబ నేపథ్యం- రాజకీయ కుటుంబం
రాజకీయ నేపథ్యం-1983లో నెల్లూరు నగరం నుంచి టిడిపి ఎంఎల్ఎగా విజయం సాధించారు. 1985లో రాపూరు ఎంఎల్ఎగా గెలిచారు. ఎన్‌టిఆర్ ప్రభుత్వంలో ఆర్అండ్‌బి మంత్రిగా పనిచేశారు. 1989లో రాపూరు ఎంఎల్ఎగా పోటీచేసి ఓడిపోయారు. 1991లో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. 1999, 2004 రాపూరు ఎంఎల్ఎగా గెలిచారు. సమాచార మంత్రిగా పనిచేశారు. 2009లో ఆత్మకూరు ఎంఎల్ఎగా గెలిచారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. 2019లో వైసిపిలో చేరారు. వెంకటగిరి ఎంఎల్ఎగా గెలిచారు. ప్రస్తుతం మళ్లీ టిడిపిలో చేరారు. ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. ఆనం కుటుంబం నెల్లూరు జిల్లాలో 80 సంవత్సరాల నుంచి రాజకీయాలు చేస్తున్నారు. ఏసి సుబ్బారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డిలు మంత్రులుగా పనిచేశారు. రామనారాయణరెడ్డికి భార్య శిరీష, కుమారుడు శుభకర్‌రెడ్డి, కుమార్తె కైవల్యారెడ్డి ఉన్నారు.

పేరు- పొంగూరు నారాయణ

నియోజకవర్గం-నెల్లూరు సిటీ

చదువు - ఎంఎస్‌సి, పిహెచ్‌డి.,
స్వస్థలం-నెల్లూరు, ప్రస్తుతం నెల్లూరు నగర ఎంఎల్‌ఎ
వృత్తి -నారాయణ విద్యా సంస్థల చైర్మన్
రాజకీయ అరంగేట్రం-1998 నుంచి టిడిపితో రాజకీయాలు సంబంధాలు
రాజకీయ నేపథ్యం - పి.నారాయణ స్వస్థలం నెల్లూరు సమీపంలోని చిన్నపల్లెటూరు, తండ్రి ప్రయివేటు బస్సు కండక్టర్, ఎంఎస్‌సి, పిహెచ్‌డి., చదివారు. విఆర్ కళాశాలలో పార్ట్‌టైమ్ లెక్చరర్‌గా పనిచేశారు. 1979లో నెల్లూరు నగరంలో చిన్న గదిలో ట్యూషన్ సెంటర్ పెట్టారు. నగరంలోని హరనాథపురంలో నారాయణ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 14 రాష్ట్రాల్లో నారాయణ విద్యా సంస్థలున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద విద్యా సంస్థ నారాయణదే. సుమారు 6 లక్షల మంది విద్యార్థులు, 60 వేల మంది సిబ్బంది ఆయన సంస్థల్లో పనిచేస్తున్నారు. ప్రతేడాది సుమారు మూడు వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం ఆయనది. 1998లో టిడిపి రాజకీయాల్లోకి వచ్చి తెరవెనుక సాయం చేశారు. పార్టీకి ఆర్థిక సహాయం చేశారు. 2014లో చంద్రబాబునాయుడు ఎంఎల్‌సి టికెట్ ఇచ్చి మంత్రిగా అవకాశం కల్పించారు. మున్సిపల్ శాఖ మంత్రి ఆమరావతి నిర్మాణంతోపాటు, రాష్ట్రవ్యాపితంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేశారు. ఆయనకు ఒకే కుమారుడు, హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. నారాయణకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో నెల్లూరు నగరం నుంచి సుమారు 74 వేల మెజార్టీతో గెలిచారు. ప్రస్తుతం మంత్రి వర్గంలో అవకాశం వచ్చింది.

ఎన్.ఎం.సి యోజనతో పర్యవేక్షణ...

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు నగరపాలక సంస్థ మంచినీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిపూర్ణంగా ఆన్‌లైన్ పద్ధతిలో ఎన్.ఎం.సి.యోజన అనే వాటర్ మానిటరింగ్ అప్లికేషన్‌తో పర్యవేక్షించనున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. నూతన టూల్ క్షేత్ర స్థాయిలో అమలు కార్యక్రమం సందర్భంగా కమాండ్ కంట్రోల్ విభాగంలో ఇంజినీరింగ్ విభాగం, సచివాలయం ఎమెనిటీస్ కార్యదర్శులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వాటర్ మానిటరింగ్ టూల్ నిర్వహణకు ప్రతి ఆమెనిటీస్ సెక్రటరీకి లాగిన్‌కు స్థానిక తాగునీటి వినియోగదారుల సమాచార సేకరణ అధికారాలు ఇవ్వబడతాయన్నారు. కార్యదర్శి పరిధిలోగల అన్ని వీధుల వివరాలు, ఇళ్ల వివరాలు, వారి పేర్లు, వారి డోర్ నెంబర్లు. అదేవిధంగా ఆ డోర్ నెంబర్‌లో ఎన్ని ఫ్లాట్స్ గలవు వారి ప్రాపర్టీ టాక్స్ అసైన్మెంట్ నెంబరు, వారికి తాగునీటి కనెక్షన్ ఉందా లేదా అని నిర్ధారించడం, ముఖ్యంగా ఆ ఇంటి అక్షాంశ రేఖాంశాలను కూడా నమోదు చేస్తారన్నారు.ఆ వివరాలు అన్ని నమోదు చేశాక ఎమెనిటీ సెక్రటరీ ప్రతిరోజు నిర్దేశించిన ప్రాంతాలలో ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రతి ఇల్లు కవర్ అయ్యే విధంగా ప్లాన్ చేసుకొని, వాటర్ సప్లయ్ చేసే సందర్భంలో విజిట్ చేసి ఆ ఇంటికి సప్లై చేస్తున్నటువంటి వాటర్ క్వాలిటీ, క్వాంటిటీలను చెక్ చేసి యాప్ లో నమోదు చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం అధికారులు సంజయ్, చంద్రయ్య, సచివాలయం ఎమినిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ వికాస్ మర్మత్

భారీ ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : ఎపి సిఎంగా నారా చంద్రబాబునాయుడు, మంత్రులుగా మరో 24 మంది ఎంఎల్ ఎలు చేసిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని జిల్లా ప్రజలు ఎల్ఇడి స్క్రీన్ల ద్వారా వీక్షించారు. బుధవారం గన్నవరంలో ప్రమాణ స్వీకారం చేయగా ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు వీక్షించేందుకు అధికార యంత్రాంగం 12 ప్రాంతాల్లో ఎల్ఇడి స్క్రీన్లను ఏర్పాటు చేసింది. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమ ప్రత్యేక ప్రసారాన్ని కలెక్టర్ ఎం హరినారాయణన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఒ లవన్న అధి కారులతో కలిసి వీక్షించారు. నగర పరిధిలోని కోటమిట్ట షాదీమంజిల్, స్టోన్ హౌస్‌పేటలోని బివిఎస్ హైస్కూల్ గాంధీబొమ్మ సమీ పంలోని స్వతంత్ర్య పార్కు, రూరల్ మండల పరిధిలోని కస్తూర్బ కళాక్షేత్రం, మాగుంటలే అవుట్‌లోని అనిల్‌గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఎల్ఇడి స్క్రీన్ల ఎదుట ప్రజలు నిలిచి కార్యక్రమాన్ని వీక్షించారు.

ప్రమాణస్వీకారోత్సవాన్ని వీక్షిస్తున్న అధికారులు

ప్రమాణస్వీకారోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు 21వ వార్డులో టిడిపి నాయకులు పథకమూరి వరప్రసాదరావు, చెరువుగట్టు బ్రహ్మయ్య ,పి అనిల్ ఆధ్వర్యంలో నారా చంద్ర బాబునాయుడు ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిలకపాటి మధు బాబు పాల్గొన్నారు. పి వెంకటేశ్వర్లు, పి సుధీర్, కుమ్మరి నారయ్య ,సందీప్ ,శీను, మధిర మధు, నెల్లూరు సుబ్బారావు, సుబ్రహ్మణ్యం ,పి సుబ్బారావు ఉన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

బడేవారిపాలెంలో ..

నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమం సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్వగ్రామమైన వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు..అనంతరం ఎమ్మెల్యే సతీమణి ఇంటూరి సౌజన్య పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. నూతన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు టిడిపి ఆధ్వర్యంలో బడేవారిపాలెంలో ముఖ్యంగా మహిళలు, యువత , నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.

చెముడుగుంటలో స్క్రీన్ ఏర్పాటు

ప్రజాశక్తి-వెంకటాచలం : విజయవాడ సమీపంలోని గన్నవరం కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు.. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు మండలంలోని చెముడుగుంట వద్ద ఉన్న శ్రీడ్స్ కళ్యాణ మండపంలో భారీ ఎల్ఇడి స్క్రీన్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. దీంతో టీడీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, ఉపాధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణ నాయుడు, నియోజకవర్గ రైతు నాయుడు పద్మనా రాయుడుతో ఎన్డీఏ కూటమినేతలు, కార్యకర్తలు ప్రజలు భారీగా విచ్చేశారు. దీంతో ఆ ప్రాంతం అంతట సందడి నెలకొంది . ప్రమాణ స్వీకారాన్ని కిందిస్థాయి నుంచి మండల అధికారుల వరకు అందరూ వీక్షించారు.

ప్రభుత్వానికి సహకరిస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడుకి, ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను గౌరవించే జిల్లా శాసనసభ్యులైన ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణలకు ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ అభినందనలు తెలియజేసింది. బుధవారం నగరంలోని హంస కార్యవర్గ సభ్యులు సమావేశం నిర్వహించారు.హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్‌మాట్లాడారు. ఎంపి హంస గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఆర్ ఇందిరా, గౌరవ సలహాదారులు అరవ పరిమళ నెల్లూరు రూరల్ తాలూకా ప్రెసిడెంట్ జి. సుధాకర్ రెడ్డి, ఓజిలి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డానియల్, పొదలకూరు తాలూకా సెక్రెటరీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శన

ప్రజాశక్తి -నెల్లూరు : ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకోని బుధవారం నగరంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. బుధవారం చేపట్టిన ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టరు మల్లి పెంచలయ్య జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కార్మిక శాఖ అధికారులు మాట్లాడుతూ బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపకుండా పరిశ్రమల్లో పనులకు పంపించడం, చిన్నతరాహ పరిశ్రమల్లో పనులు చేయించడం చట్ట రీత్యా నేర మన్నారు. ప్రభుత్వ పాఠ శాలలకు పంపించి వారి జీవితాలకు బంగారు బాటలు వేయాలని, విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానాలను చేరుకుని అభివృద్ధికి దోహదపడ తారన్నారు. అనంతరం నిర్వహించిన ర్యాలీ గాంధీబొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి సెంటర్ వరకు నిర్వహించారు. జిల్లా కార్మిక శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థలు, రిచ్ నర్సింగ్ స్కూల్ విద్యార్థినిలు పీ.హెచ్.పి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు.

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రవ్యాప్తంగా మంగళ వారం విడుదలైన ఎపి ఎంసెట్ పరీక్షా ఫలితాలలో కందుకూరు బిఆర్ ఆక్స్‌ఫర్డ్ ఐఐటి , మెడికల్ అకాడమీ (జూనియర్ కాలేజి) విద్యార్థులు అద్భుత ఫలితాలతో రాష్ట్రస్థాయి ఉన్నత ర్యాంకులు సాధించారని ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. ఎంపిసి విభాగంలో టాప్ ర్యాంకుల సాధించిన విద్యార్థులు ఎ శ్యామ్ సిద్విలాస్ - (1042) మణి కిషోర్ - (3908) సిహెచ్.కౌషిక్ - (4152)విటివి రామ చౌదరి - (4588)కె అఖిలేష్ - (4675) ఎస్‌కె నజీర్ బాషా - (6988)ఎంబి మోహన కష్ణ - (7436)యు బ్రహ్మ తేజ - (8020)ఎం శివాత్మిక - (8657)కె ఏంజెలీనా చార్లెస్ -(10262)వి మానిక ప్రణతి - (10749)ఎస్‌కెఆఫ్రిక్ - (11014)వి శ్రీహిత - (11626)ఎం మనోజ్ కుమార్ - (12503)పి స్మైలీ - (14008)ఎం నేష్యశ్రీ- (14701)టి నిషాంత్ - (14915) బైపిసి విభాగంలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులుఎస్‌కె.సుహానా హఫ్ జా (9384) ఎస్.జెస్సికా సాల్వేజ్ -(9543)ఎస్‌కె.లీనా మహీన్ - (9705)అటు జాతీయస్థాయి పరీక్షలోనూ, ఇటు రాష్ట్ర స్థాయి పరీక్షల లోనూ.అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను,కషి చేస్తున్న అధ్యాపకులను..ప్రత్యేకంగా అభినందించిన వారిలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు , కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

ముందస్తుగా పక్షవాతం నిర్ధారణ పరీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రత్యేకమైన అధునాతన కేరోటిడ్ డాప్లర్ వైద్య యంత్రం పరీక్ష ద్వారా పక్షవాతం ముందుగానే నిర్ధారించవచ్చని, ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ యామిని పేర్కొన్నారు. స్థానిక పెద్ద బజారులోని జిల్లా జర్నలిస్టు భవన్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. పలువురు జర్నలిస్టులకు ఉచిత హెల్త్ పరీక్షల కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సుమారు 50 ఏళ్లకు పైబడిన వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చేదని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మానసిక ఒత్తిళ్ళ కారణంగా, వయసుతో సంబంధం లేకుండా, పలువురు చిన్న వయసులోనే పక్షవాతానికి గురవుతున్నారని తెలిపారు. బిపి, షుగర్ బారిన పడిన రోగులకు పక్షవాతం బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా జీవన విధానంలో ఆహారపు అలవాట్లను క్రమబద్ధంగా తీసుకుంటూ ఉండాలన్నారు. తద్వారా రోగాల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటా యన్నారు. తెల్లన్నము తక్కువగా తీసుకుంటూ, ఆహారపు నియమాలను పాటిం చాలన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా, యంత్రం ద్వారా వైద్య పరీక్షలను చేయించుకుంటే మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యంగా జీవిం చాలని కోరారు. సమావేశంలో డాక్టర్ ఎండి.హర్షవర్ధన్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన తెలుగు తమ్ముళ్లు

తోటపల్లిగూడూరు : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ము ఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కార్యక్రమానికి బుధవారం మండలం నుంచి భారీ సంఖ్యలో తెలుగు తమ్ముళు తరలి వెళ్లారు. ఈ కా ర్యక్రమానికి హాజరయ్యేవారి కోసం ప్రతి నియోజకవర్గానికి అధిష్టానం నాలుగు బస్సుల వంతున కేటాయించింది. ఈ మేరకు టీడీపీ మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యాలు శ్రీనివాసులు, నాయకులు కొణతం రఘుబాబు, మన్నెం జితేంద్ర గౌడ్, కో డూరు శ్రీనివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి), గంగపట్నం సుధీర్ బాబు, ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, వీరబో యిన గంగాధర్, త దితరుల ఆధ్వర్యంలో టీడీపీ కార్య కర్తలు, నాయకులు, అభిమానులు చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 300 చొప్పున ప్రత్యేక పాస్‌లు అందజేసినట్లు తెలిసింది. జిల్లా నుంచి రెండు వేల మందికిపైగా తరలి వెళ్లారు. వీరితోపాటు ప్రత్యేక వాహనాలు, రైళ్లలో మరో రెండు వేల మందికిపైగా వెళ్లినట్లు టీడీపీ వర్గాలు పేర్కొంటున్నా యి. జై తెలుగు దేశం, జై చంద్రబాబు, జైజై సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి అంటూ నినాదాల తో హోరెత్తించారు.

డాక్టర్ జెట్టి శేషారెడ్డి ఆదర్శప్రాయుడు

సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో అతి తక్కువ ఖర్చుతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించిన డాక్టర్ జెట్టి శేషారెడ్డి నేటి తరం వైద్యులందరికీ ఆదర్శప్రాయుడని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో డాక్టరు జెట్టి శేషారెడ్డి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత డాక్టరు జెట్టి శేషారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అతి తక్కువకే మెరుగైన వైద్యం అందజేసేందుకు ఒక ప్రజావైద్యశాల ఏర్పాటు చేసి చికిత్సలు అందజేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ జెట్టి శేషారెడ్డి అన్నారు. జిల్లాలో జనవిజ్ఞాన వేదికను ఏర్పాటు చేసి మూఢ నమ్మకాలను పట్ల ప్రజలకు వివరించి చైతన్య పరిచారన్నారు. అదే విధంగా సారా వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్యత ఉద్యమాలకు అండగా నిలిచిన విజ్ఞాన వంతుడన్నారు. ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరించే వారన్నారు. తన నమ్మిన అభ్యుదయ భావాలను యువతకు వివరించి సమాజంలో చైతన్యం కలించే పలు కార్యక్ర మాలు నిర్వహించారన్నారు. అటువంటి వ్యక్తి పేరుతో నగరంలో విజ్ఞాన కేంద్ర ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే పలు రంగాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. డాక్టరు జెట్టి శేషారెడ్డి ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయడంతోపాటు, ఆయన పయనించిన మార్గం వైపు యువత నడిచే విధంగా తీర్చిదిద్దిననాడే ఆ మహోన్నతుడికి మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అన్నారు. కార్యక్రమంలో టస్టు సభ్యులు, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ జెట్టి శేషారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-నెల్లూరు : జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్ర భవిష్యత్తు అని జనసేన యువనేత నూనె రిషికేష్ యాదవ్ అన్నారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ సూచన మేరకు బుధవారం నూనె రిషికేష్ ఆధ్వర్యంలో స్థానిక ఆమని గార్డెన్స్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. అన్నదానం మిన్న అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అఖండ విజయం సాధించిందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై ప్రజల్లో బలమైన విశ్వాసం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాక దేశంలో కూడా పవన్ కళ్యాణ్ అభిమానులు ఉన్నారంటే ఆయనకు ఉండే క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. పవన్ కళ్యాణ్ ఓ వ్యక్తి కాదు శక్తి అని వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ పాలనలో పేద ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజా నాయకుడిగా ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నూనె రిషికేష్ యాదవ్ ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్, వితపు లలితా రామ్, జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, జనసేన, నాయకులు పవన్, సూరి, ఉదయ్. ఎస్.కె కరీం. మహేష్ ఉన్నారు.

నీట్ ఫలితాలపై విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : నీట్ ఫలితాలల్లో హర్యానా ప్రాంతానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు, దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఈ నేపథ్యంలో నీట్ పరీక్షలను రద్దు చేసి మరొకసారి నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా శ్రీ హర్ష డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 4వ తేదిన ప్రభుత్వం విడుదల చేసిన నీట్ ఫలితాలలో పలు అవకతవకలు జరిగాయని విద్యార్థులకు తల్లిదండ్రులకు అనుమానం వస్తుంద న్నారు. దేశవ్యాప్తంగా 67 విద్యార్థులకు 720 మార్కులకు 720 రావడం, అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్ కి సంబంధించిన వారు కావడం వంటివి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయన్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన ఎన్ఈఈటి పరిక్షని, విడుదల చేసిన ఫలితాలని రద్దు చేసి, మరొకసారి నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం ఎన్‌డిఎ విడుదల చేసిన పరీక్షల ఫలితాలపై పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
కావలెను
JOB VACANCY
ప్రముఖ అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రికలో ఈ క్రింది మండలాల్లో విలేకర్లుగా పనిచచేయుటకు ఆసక్తికలిగిన అభ్యర్థులు కావలెను
పని చేయవలసిన మండలాలు
- నెల్లూరు అర్బన్
- నెల్లూరు రూరల్
- ముత్తుకూరు
- చేజర్ల
- బుచ్చిరెడ్డిపాళెం
- వింజమూరు
- సైదాపురం
- మనుబోలు
- దుత్తలూరు

ఇంటర్వ్యూ తేది:
19-06-2024 బుధవారం
ఉదయం 10 గం॥ల నుండి
మధ్యాహ్నం 1 గం॥ల వరకు

అర్హత: ఏదైనా పత్రికలో పనిచేసిన అనుభవం, స్థానిక అంశాలపట్ల అవగాహన చొరవ కలిగిన వారికి ప్రాధాన్యం...
సంప్రదించవలసిన చిరునామా...
ప్రజాశక్తి జిల్లా కార్యాలయము
అపోలో హాస్పిటల్ ఎదురుగా డా॥ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం, నెల్లూరు.
ఫోన్ : 94900 99244, 274, 276.

మృగాళ్లను కఠినంగా శిక్షించాలి

- కావలి ఉమెన్ ఫోర్స్ డిమాండ్

ప్రజాశక్తి-కావలి : 6ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్ జరిపిన మృగాళ్లను నిర్భయ, పోక్సో కేసులు నమోదు చేసి అత్యంత కఠినంగా శిక్షించాలని కావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో మోదకొండమ్మ జాతరకు వచ్చిన కుటుంబం రాత్రిపూట నిద్రిస్తుండగా, సోమవారం, 10వ తేదీ వారి 6ఏళ్ల కూతురిని కొంతమంది యువకులు అపహరించి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానం సందులోకి తీసుకెళ్లి, చిన్నారిపై సామూహిక అత్యాచారం చేశారని వారు తెలిపారు. రక్తస్రావంతో బాధతో ఏడుస్తున్న ఆ బాలికను గమనించిన స్థానికులు పట్టించుకుని తల్లిదండ్రుల వద్దకు చేర్చగా వారు ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించి, విశాఖ, కె జి హెచ్ ఆస్పత్రికి తరలించారని తెలిపారు. ఈ విషయంపై కావలి ఉమెన్స్ ఫోర్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పసిబిడ్డలో శృంగారాన్ని చూసి, అత్యాచారం జరిపిన యువకులను అత్యంత కఠినంగా శిక్షించాలని ఉమెన్స్ ఫోర్స్ సభ్యులు సి.శారద కన్వీనర్, టి.సుజాత, నాగమణి, ఫాతిమా, సూర్యకాంత్, అరుణలు డిమాండ్ చేశారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని చెరువు కట్ట గిరిజన కాలనీలో బుధవారం మండల లోక్అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎ.శోభ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఐనకం సాయిప్రసాద్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలు అందరూ బడికి వెళ్లి చదువుకోవాలన్నారు. పిల్లలతో ఎటువంటి పనులు చేయించరాదని అక్కడ ఉన్న పేద ప్రజలకు తెలిపారు. అలాగే చిన్న పిల్లల దగ్గర వెట్టిచాకిరీ చేయించినా నేరమని కూడా తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం వారు కల్పిస్తున్న ఉచితవిద్యను అందుకొని బాగా చదువుకుని క్రమశిక్షణతో పైకి రావాలని కోరారు. పేదలు కూడా పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలను వెట్టి చాకిరి నుండి విముక్తి కూడా కల్పించి, శ్రద్ధ వహించి పాఠశాలకు పంపి బాగా చదివించి ప్రయోజకులను చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు జి.శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, ఎం.రాము క్రిష్ణ, గిరిజనులు, పిల్లలు పాల్గొన్నారు.

'ఆనం'కు టిడిపి నాయకుల అభినందనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇటీవల ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన ఆనం రామనారాయణరెడ్డి బుధవారం మంత్రివర్గంలో స్థానం కల్పించిన తరువాత మొట్టమొదటిసారిగా విజయవాడలోని గేట్వే హోటల్‌లో టిడిపి నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు. ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కేత విజయభాస్కర్ రెడ్డి, తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, బోయల దిలీప్ నాయకులు హుస్సేన్ పాల్గొన్నారు.

తేజబాబుకు చంద్రబాబు అభినందనలు



ప్రజాశక్తి-కావలి : టార్గెట్-2024లో భాగంగా ఎన్నారై టిడిపి కోర్డినేటర్ మన్నవ తేజబాబును అభినందిస్తూ అమెరికా మిస్సోరి స్టేట్ సెయింట్ లూయిస్ సిటీ టిడిపి ఆధ్వర్యంలో మన్నవ తేజబాబు చేసిన సేవలకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనను అభినందించి, అభినందన ప్రశంసాపత్రం పంపారు. ఈ సందర్భంగా తేజబాబు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ఎన్నారై టిడిపి యాప్ ద్వారా తాము ఏ విధంగా టిడిపి విజయానికి తమవంతు కృషి చేశామో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నారై టిడిపి సేవలను గుర్తించి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మన్నవ తేజబాబుకు పంపించిన ప్రశంసాపత్రాన్ని తేజబాబుకు అందించారు. ఈ సందర్భంగా అమెరికా మిస్సోరి స్టేట్ లూయిస్ సిటీ టిడిపి నిర్వాహకులు మన్నవ తేజ బాబును ఘనంగా అభినందించారు. కాగా మన్నవ తేజబాబు కావలిలోని నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర కుమారుడు కావడం విశేషం.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : పారిశుధ్య కార్మికులకు, పట్టణ పేదలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మన ఫౌండేషన్ సభ్యులు చీరలు పంపిణీ చేశారు. బుధవారం స్థానిక పట్టణంలో నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గాజుల బాబు, మున్న సౌజన్యంతో మన ఫౌండేషన్ సభ్యులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. గూడూరు వెంకటేశ్వర్లురావు, మట్ల లక్ష్మయ్య, గాజుల బాబు, మున్న అర్షద్, శ్రావణ్, జనసేన రవి, రమణయ్య, ప్రసాద్, మహేష్, సమి, ఇఖ్బాల్, శ్యామ్, జీలాని, చిన్ను పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం : విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేస్తూ మండల కేంద్రంలో బుధవారం స్థానిక ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్టూడెంట్ కిట్స్‌ను బిజెఎన్ జెడిపి హైస్కూల్ సంబంధిత మండలంలోని పలు పాఠశాలలకు ఆటోల ద్వారా విద్యార్థుల కిట్లను సి.ఆర్.పి.ల సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పోటీ పడడానికి, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కావలిలో జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవిలతో కలిసి వేదిక మీదనుండి అభివాదం చేసిన సంఘటనపై జనసైనికులు మరింతగా స్పందించారు. నినాదాలతో హోరెత్తిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు.

రైళ్లల్లో దోపిడీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట పరిధిలోని శ్రీ వెంకటేశ్వరపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో చెన్నయ్ వైపు వెళ్లే రైలు పట్టాలపై గుర్తుతెలియని దుండగులు రైల్వేస్టేషన్ దాటిన అనంతరం రైల్వే సిగ్నల్స్‌ను ఫుట్‌బ్యాక్ చేసి దోపిడీలకు పాల్పడుతున్న ఘటన చోటుచేసుకుంది. రెండు రైళ్లను ఆపి అందులో ప్రయాణిస్తున్న మహిళల వద్ద బంగారు గొలుసులు, వారి బ్యాగ్‌లను దోచుకున్నారు. నిందితులను ఆపేందుకు యత్నించిన ప్రయాణికునిపై దాడిచేయడంతో అతని తలకు తీవ్రగాయమైంది. ఈ ఘటన బాధితులు కావలి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. నిమిషాల వ్యవధిలోనే రెండు ట్రైన్లు రావడంతో దుండగులు దర్జాగా దోచుకెళ్లారు. దుండగులు నరసాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే 17247 ధర్మవరం ఎక్స్‌ప్రెస్ రైలును ఆపారు. ఎస్-13 కోచ్‌లోకి ప్రవేశించిన దుండగులు గుడివాడకు చెందిన వి.నిర్మల మెడలోని బంగారు గొలుసును తెంపుకెళ్లారు. అదే రైలులోని ఎస్-11 కోచ్‌లో ప్రయాణిస్తున్న పద్మజ నుంచి బ్యాగ్‌ను లాక్కెళ్లారు. అందులోనే సెల్‌ఫోన్, ఆమె వస్త్రాలు ఉన్నాయి. 2.15 గంటల నుంచి 2.30గంటల మధ్యలో షిర్డిసాయినగర్ నుంచి తిరుపతి వెళ్లే 07638 తిరుపతి స్పెషల్ రైలులోని ఎస్-3 కోచ్‌లో ప్రయాణికుడు పాపారావుపై రాయితో దాడిచేశారు. అతని భార్య మెడలోని 18 గ్రాముల బంగారు గొలుసును తెంపుకెళ్లారు. అదే రైలులోని ఎస్-5 కోచ్‌లో తెలంగాణ రాష్ట్రం నల్గొండకు చెందిన మమత వద్ద 20గ్రాముల బంగారు గొలుసును దోచుకొని వెళ్లినట్లు ప్రయాణికులు తెలిపారు.

దుకాణాన్ని తగులబెట్టిన దుండగులు

ప్రజాశక్తి-కోవూరు : గుర్తు తెలియని వ్యక్తులు ఫ్యాన్సీ దుకాణానికి పెట్రోల్ పోసి నిప్పు అంటించడంతో పూర్తిగా తగలబడి పోయింది. ఈ సంఘటన మండలంలోని నార్త్ రాజుపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ఇంకొల్లు హేమలత ఫ్యాన్సీ దుకాణం తెరచి సాయంత్రం 7.30గంటలకు దుకాణం మూసి ఆమె ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి 12:30 గంటల ప్రాంతంలో దుకాణంలో ఉన్న హేమలతకు స్థానికులు ఫోన్ చేసి దుకాణం తగలబడుతుందని సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె హుటాహుటిన దుకాణం వద్దకు చేరుకుంది. అప్పటికే స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక వాహనం వచ్చి మంటలు వ్యాపించకుండా అదుపు చేసింది. అప్పటికే దుకాణంలోని సామగ్రి పూర్తిగా తగలబడిపోయింది. దుకాణం ఆనుకొని ఉన్న ఇంటికి నిప్పు అంటుకోకుండా అగ్నిమాపక అధికారులు అదుపుచేయగలిగారు. ఈ మేరకు బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగలబెట్టారని తద్వారా మూడు లక్షల దాకా నష్టం వాటిల్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. సిఐ సుబ్బారావు, ఎఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి బుధవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సంఘటన స్థలంలో పెట్రోల్ బాటిళ్లు ఉన్నాయని చెప్పులు ఉండడాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటి ఆధారంగా ఇట్టి ఎవరు ఉద్దేశపూర్వకంగానే తగలబెట్టినట్లు ప్రాథమికంగా విచారించారు.

పలుచోట్ల కూటమి నాయకుల సంబరాలు

ప్రమాణస్వీకారాన్ని వీక్షిస్తున్న శ్రేణులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర కేబినెట్‌లో ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున టిడిపి నాయకుల సంబరాలు మిన్నంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన కేబినెట్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆత్మకూరు పురపాలక పరిధిలోని రవితేజ కళ్యాణ మండపంలో ప్రత్యేక ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం వీక్షించి ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు అనుభవించిన దరిద్రపు పాలన వెళ్లిపోయి తాము సంతోషపడే టిడిపి రావడం ఎంతో సంతోషదాయకరమని హర్షం వ్యక్తం చేశారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఆనం రామనారాయణ రెడ్డి మంత్రి పదవి రావడం ఆనందదాయకంగా ఉందని కూటమి నాయకులు, అభిమానులు అన్నారు.

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : విజయవాడ కేసరపల్లిలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డిసిపల్లి బస్టాండ్ సెంటర్లో ఎల్ఇడి స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఆత్మకూరు ఎంఎల్ఎ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టిడిపి నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వీక్షించారు. అనంతరం టిడిపి నాయకులు వెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో కేకును కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో ముప్పాళ్ళ వెంకట్‌చౌదరి, మాలపాటి వెంకటేశ్వర్లు నాయుడు, గంగినేని శ్రీనివాసులు నాయుడు కేక్ కట్ చేశారు. టిడిపి నాయకులు ప్రసాద్ నరేష్ పాల్గొన్నారు. అలాగే బూదవాడలో కంభం రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, ఇర్లపాడులో సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు గుర్రం నాగేశ్వరరావు, చిన్న మాచనూరులో నాయకులు తల్లపునేని శ్రీనివాసులు, తమటం గురువారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జయచంద్ర, టిడిపి జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచగా, పొంగూరులో టిడిపి నాయకులు ఏలూరు రమణయ్య, శివప్రసాద్, సోంపల్లి జయరామయ్య, ముత్తినేని కొండయ్య, ఏలూరు రమేష్, రవీంద్ర మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా కేకులు కటింగ్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం మండల నేతలతో బాణాసంచా డీజేలతో మోతలతో ఉదయగిరి పట్టణంను దద్దరిల్లించారు. బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షులు చింతనబోయిన బయన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు నారా చంద్రబాబు నాయుడుకు నియోజకవర్గ ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ ఎల్ఇడి స్క్రీన్‌తో ఏర్పాటు చేసిన చంద్రన్న ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని టిడిపి నాయకులు ప్రజల కలసి వీక్షించి మిఠాయి పంచుతూ శివాలయం వరకు పాదయాత్రగా వెళ్లి టిడిపి యువ నేత చింతన బోయిన శివకృష్ణ వారి విజయంపై శివాలయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు యువ కులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టి తన మొక్కును చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉదయగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, ఎస్‌సి నాయకులు నల్లిపోగు రాజా నరసింహులు, తెలుగు యువత అధ్యక్షులు సంధాని, యువ నాయకులు గాజుల బాబు, సజీల్, హరీష్, ఓబుల్ రెడ్డి, ఖాన్స మహబూబ్ బాషా, మట్ల రామయ్య, లక్ష్మయ్య, నాయకులు, కార్యకర్తలున్నారు.

ప్రజాశక్తి-సంగం బస్టాండ్ సెంటర్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా టిడిపి యువ నాయకులు కర్నాటి చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. బాణసంచాలు కాల్చి కేక్ కట్ చేసే సంబరాలు చేశారు. రాష్ట్ర ప్రజలు ఎన్‌డిఎ కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించి 164 స్థానాలు ఇచ్చారన్నారు. జిల్లాలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు ఎంఎల్ఎగా ఆనం రామనారాయణ రెడ్డిని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, మంత్రిగా ఆనం రామ నారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కర్నాటి మధుసూధన్ రెడ్డి, టిడిపి నాయకులు కాలం పృథ్వీ, నాగరాజు, సుదర్శన్, షేక్.ముతహర్, ఊట్ల బాబు, పెంచలయ్య, కార్తీక్ రెడ్డి, మహేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డిలు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆత్మకూరు పురపాలక పరిధిలోని నెల్లూరుపాలెం సెంటర్‌లో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భారీ కేకలు ఏర్పాటు చేసి తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సవాల నడుమ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. గత కొంతకాలంగా వైసిపి అవినీతి పాలనలో ఇబ్బందులు పడ్డామని, తమపార్టీ అధికారంలోకి రావడం శుభ పరిణామంగా ఉందని, ఆత్మకూరు ఎంఎల్ఎగా ఆనం రామనారాయణరెడ్డి గెలిచి మంత్రివర్గంలో చోటు తక్కి ఇవాళ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో శుభ పరిణామమని పలువురు ఆనందం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులు నాయుడు, చెరుకూరు తిరుపతినాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లు నాయుడు, మాదాల హాజరత్తయ్య నాయుడు, చెరుకూరు నరేష్, మాదాల వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.

కలిగిరిలో...

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రిగా పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు ప్రమాణ స్వీకార సందర్భంగా కలిగిరిలో కూటమి నాయకులు బుధవారం టపాకాయలు పేల్చి సంబరాల చేసుకున్నారు. ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ నాయకత్వంలో అభివృద్ధి మరింతగా జరగాలని, జనసేన, బిజెపి నాయకులు సహకారంతో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి రైతాంగం అభివృద్ధి చెందాలని వారు తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి సుభిక్ష పాలన వచ్చిందని వారు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కాకు మహేష్, నీలి వాబయ్యా, ఊసా మాల్యాద్రి, బండారు లక్ష్మీనారాయణ, బండారు మల్లికార్జున, స్వర్ణ కొండయ్య, జర్రా చిన అంకిరెడ్డి, పేద అంకిరెడ్డి, కొండపల్లి వెంకటరావు, నిశంకర్ రామయ్య, రాంబాబు పాల్గొన్నారు.

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : బుధవారం రోజున ఒంగోలు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన "వామ్" కావలి మహిళా విభాగ్ చలివేంద్రంలో కావలి "వాసవి సెవెన్ లైన్స్ క్లబ్" ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకారం సందర్భంగా కావలి ఒంగోలు బస్టాండ్ వద్ద పాదర్తి నాగరాజు షాప్ వద్ద చలివేంద్ర కేంద్రంలో పేదలకు, వృద్ధులకు, బాటచారులకు, మండే ఎండల్లో చల్లని మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, స్వీట్స్ పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. వక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు మంచిరోజులు వచ్చాయని, ఎపి రాజధాని అమరావతిలో చంద్రబాబు చెప్పినవన్నీ నెరవేర్చుతారన్నారు. అలాగే కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి మంచి పరిపాలన అందిస్తారని, ప్రజలు సంతోషంగా ఉంటారని, తమ ప్రియతమ నాయకులు కాగా క్రిష్ణారెడ్డిని ప్రజలు బ్రహ్మరథం పట్టి అఖండ మెజారిటీతో గెలిపించి కావలి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేందుకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు తమ ప్రత్యేక ధన్యవాదాలు అని కొనియాడారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సెవెన్ లైన్స్ సభ్యులు కర్నాటి సుబ్బారావు, అనుమల శెట్టి శివ, గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, ఏల్చూరి రవి, పెట్టిగాను రమేష్, 30వ వార్డ్ నాయుకులు పెసల పవన్ సుబ్బారావు, గుర్రం సురేష్, శ్రీనివాసులు, ఆర్యవైశ్య ప్రముఖులు తిరువీధి ప్రసాద్, ఓరుగంటి రామకష్ణ, చన్నా కొండలరావు, పాదర్తి ప్రసాదరావు, వామ్ మహిళా సభ్యులు అనుమాలశెట్టి కామాక్షి, దుగ్గిశెట్టి హేమలత, పానుగంటి జ్యోతి, వాసవి సభ్యులు శ్రీలేఖ, సులోచన, చక్కా సింధు, మోహిత్, నిషిత్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో పెద్దకొండూరు పంచాయతీలోని పోలంపాడు కలిగిరి టిడిపి క్లస్టర్ కల్లూరి చంద్రమౌళి ఆధ్వర్యంలో పెద్దపాడు గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన ప్రియతమ నేత కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారీగా బాణసంచా కాల్చి మిఠాయి పంచారు. కార్యక్రమంలో పెద్దకొండూరు సర్పంచ్ మొక్క హజరత్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ (చేజర్ల) : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని ఆదురుపల్లిలో సీనియర్ టిడిపి నాయకులు చీర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి నేతలు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి, భారీ కేక్ కటింగ్ నిర్వహించి స్థానికులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చీర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కేబినెట్లో స్థానం దక్కించుకున్న మంత్రులకు ముఖ్యంగా ఆనం రామ నారాయణ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి అరాచక ప్రభుత్వంను అంత మొందించి, ప్రజలు రామరాజ్యాన్ని ఎన్నుకున్నారని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా పాతాళపల్లి గ్రామవాసి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ చల్లా వెంకట రమణారెడ్డి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనం రామనారాయణరెడ్డి ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆశిస్తూ, ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో ఆనం వారు ఎసి సుబ్బారెడ్డి మొదలు ఇప్పటి రామనారాయణరెడ్డి వరకు మహా రాజకీయ ఉద్దండులందరూ మంత్రి పదవులు అలంకరించిన వారే. ఆనం రామనారాయణ రెడ్డికి మంత్రి పదవులు కొత్తకాదు. తెలుగుదేశం పార్టీలో ఎన్‌టిఆర్ మంత్రి వర్గంలో 1983లో మంత్రిగా పని చేశారు. 1985లో రాపూరు నుంచి గెలిచి రెండవసారి మంత్రి అయినారు. 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచి వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో రెండు సార్లు పని చేశారు. 2009లో రోశయ్య మంత్రివర్గం లో కూడా మంత్రిగా పని చేశారు. 2012లో కాంగ్రెస్ పార్టీ తరుపున కిరణ్‌కుమార్ రెడ్డి హయాంలో మంత్రిగా పనిచేశారు. 2024లో తెలుగుదేశం పార్టీలో నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఆరోసారి చోటు దక్కినందుకు ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారికి తమ హార్థిక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఆనాటి నుండి ఆనం వర్గీయులుగా ఆయనను అనుసరిస్తూ ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో చల్లా వెంకట రమణారెడ్డి, హ్యూమన్ రైట్స్ అండ్ ఆఫెన్స్ కంట్రోల్ కమిటీ జిల్లా అధ్యక్షులు కానగల వెంకట రమణయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : తెలుగుదేశం పార్టీ ప్రమాణ స్వీకారం సందర్భంగా బోగోలు మండలం టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బోగోలు బజార్ సెంటర్‌లో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు బుధవారం బాణసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. బోగోలు బజార్ రైల్వే గేట్ అవతల ప్రమాణ స్వీకారం తిలకించేందుకు బోగిరి ప్రభాకర్ ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ముంగమూరు గ్రామం సీనియర్ నాయకులు ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు ఆ గ్రామంలో స్వీట్లను పంచిపెట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, సీనియర్ నాయకులు లేళ్లపల్లి సుధీర్ బాబు, ఎల్.మాధవరావు, కుంచాల తిరుమలేష్, కాంట్రా రఘురాం నాయుడు, సుధాకర్ యాదవ్, రాయి విజయ్ యాదవ్, కోడూరు లక్ష్మారెడ్డి, దన్యాసి శ్రీధర్, బొంత సుధీర్, పేట శ్రీధర్, ఎస్ కే రఫీ, ప్రసాద్, నాటకరాణి భాస్కర్, అంజయ్య యాదవ్, పాశం శ్రీనివాసులు, నాటకరాణి రంగయ్య, హరిబాబు, అశోక్‌నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలో కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడంతో అట్టహాసంగా బుధవారం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు మండల కేంద్రంలో ఇరువురు వర్గాలలోని టిడిపి నాయకులు చల్లా శివారెడ్డి, జావిద్ బాషా ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుకు, ఎంఎల్ఎగా గెలుపొంది మంత్రివర్గంలో చోటు సంపాదించి ప్రమాణస్వీకారం చేసిన ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి శ్రేణులు హర్షధ్వానాలతో చంద్రబాబుకు జేజేలు పలుకుతూ కేక్ కట్ చేసి అందరికీ పంచి పండగ వాతావరణాన్ని సృష్టించారు. చల్లా శివారెడ్డి మాట్లాడుతూ సైకో పాలను అంతమందించి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలు మెచ్చే బ్రహ్మాండమైన పాలన వచ్చిందన్నారు. కేత శ్రీనివాసులు రెడ్డి, బత్రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి, గౌస్‌బాషా, ఖలీల్ అమిర్, ఖాదర్ మస్తాన్, రామ్మోహన్ రెడ్డి, గోర భయ్యా, ఫక్రుద్దీన్, సైపుల్లా, అల్తాఫ్, మస్తాన్, ముఖేష్, రామిరెడ్డి నజీర్, కిరణ్ కుమార్, బొర్రా బాబు, తదితరులున్నారు.

సచివాలయంలో సిఎం ఫొటో ఏర్పాటు



ప్రజాశక్తి-కావలి : 26వ వార్డు సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దగ్గుమాటి వెంకట (కావ్య) క్రిష్ణారెడ్డి ఫొటోలను 26వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి గంగినేని వెంకటేశ్వర్లునాయుడు ఆధ్వర్యంలో ఫొటోలను సచివాలయంలో అలంకరించారు. వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడంతో సచివాలయంలో ఫొటో కచ్చితంగా పెట్టాలనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిల ఫొటోలను పెట్టడం జరిగిందన్నారు. గంగినేనివెంట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-సంగం : సంగంలో మృతి చెందిన చేనేత కార్మికుడు ఆనంద్ కుటుంబాన్ని చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. ఆనంద్ కుటుంబానికి నిలువ నీడ లేదని కటిక పేదరికంలో ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు ఇంటి స్థలం కోసం అర్జీలు ఇచ్చినా రాలేదన్నారు. చదువుకున్న ఇద్దరు ఆడ బిడ్డలు ఉన్నారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రయివేట్ పాఠశాలల్లో
అదనపు భారాన్ని తగ్గించాలి

- అధికారుల నిర్లక్ష్యం.. అధిక దోపిడీలు..
- పర్యవేక్షణ లోపంపై విద్యార్థి సంఘాలు ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

స్కూలు మొదలవుతున్నాయి.. విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన మొదలైందని గత ఏడాది కన్నా ఈసారి విద్యార్థులు ఫీజులు బుక్స్ పేరిట దందాలు ప్రారంభమవుతున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది సరైన పద్ధతిలో ఫీజులు నిర్ధారణ చేయక మధ్యలో అధిక ఫీజులు వసూలు చేశారని విద్యార్థి తండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాదైన సంబంధిత అధికారులు స్పందించి అధిక ఫీజు వసూలు విద్యార్థులపై విద్యపేరిట బుక్స్ భారాన్ని తగ్గించాలని కోరుతున్నారు. క్లాసులు ప్రారంభం దశ నుండి విద్యార్థుల సంఘాలుగా అనేక ఉద్యమాలు చేస్తున్న విద్యార్థులపై పడుతున్న భారాన్ని తెలుపుతున్న ఇంతవరకు ప్రయివేటు పాఠశాలపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని అలాంటి వారిపై చర్యలు లోపంతో వారు విచ్చలవిడిగా అధికంగా ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను చూడకుండా ముక్కుపిండి అధిక నగదు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ముందుగానే ఆయా యజమానులతో సమావేశాలు నిర్వహించి స్కూల్ తనిఖీ చేసి అధికంగా వసూలు వసూలు చేస్తున్న భారాన్ని తగ్గించి విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా నిలవాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలుగా ఉద్యమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్ని హెచ్చరించారు.

టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు
చింతనబోయిన శివకుమార్

విద్యార్థుల తల్లిదండ్రుల పడుతున్న భారాన్ని విద్యార్థులు చదువుకు దూరం చేయకుండా వారికి భారమవుతున్న అధిక ఫీజులను తగ్గించకపోతే విద్యార్థి సంఘాలుగా ఊరుకోబోమని హెచ్చరించారు. అధికారులు తప్పకుండా పర్యవేక్షించాలి.

ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు
కాకు వెంకటయ్య

ప్రయివేటు స్కూళ్లపై అధికారులు పర్యవేక్షణ లోపంతో వారు చెప్పిందే వేదంగా మారి రోజువారి కూలీల విద్యార్థులు తల్లిదండ్రులు చదువులంటే భయాందోళన గురవుతున్నారన్నారు. ఈ ఏడాదైనా అధికారులు ప్రయివేటు స్కూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి ఫీజులను నియంత్రించాలన్నారు.

టిడిపి జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జికొండారెడ్డిపల్లిలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుమ్మిత నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య బుధవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చంద్రబాబు సిఎం కావడం ప్రజలందరికీ పండుగ దినముగా మారబోతుందని సంతోషాన్ని వెళ్ళబుచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారందరికీ తగిన గుర్తింపు ఉంటుందని, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. మాగంటి మాలకొండ నాయుడు, కుమ్మిత ఓబుల్ రెడ్డి, కొండారెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, బోడే కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, కుమిత నాగిరెడ్డి, మాలకొండా రెడ్డి, మాలతి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం..

ప్రజాశక్తి-కావలి

బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వాలు, పౌర సమాజం కలిసి సమిష్టిగా పనిచేయాలని కావలి సోషల్ రిఫార్మర్స్ అధ్యక్షులు చేవూరు చిన్న అన్నారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని "కావలి సోషల్ రిఫార్మర్స్" స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కావలి సోషల్ రిఫార్మర్స్ తోట వెంకటేశ్వర్లు, దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ బాల కార్మికులను గుర్తించి వారికి అన్ని వసతులను కల్పించి సంపూర్ణంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. బాలకార్మికులకు నాణ్యతతో కూడిన ఉచితవిద్యను అందజేయడానికి తమసంస్థ సహకరిస్తుందన్నారు. కావలి సోషల్ రిఫార్మర్స్ మొఘల్ సలీం బేగ్, షేక్ రఫీఅహ్మద్, మారుతి రామారావు, సాయితేజ, కిరణ్‌కుమార్, చేవూరు వీక్లీఫ్, జమీర్, ఎం.ఎ.రవికుమార్‌లున్నారు.

డాక్టర్ జెట్టి శేషారెడ్డికి ఘననివాళులు

ప్రజాశక్తి-కోవూరు

డాక్టర్ జెట్టి శేషారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో పేదలకు తన జీవితాంతం వైద్య సేవలను అందించి, నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన ప్రజావైద్యులు డాక్టరు జెట్టి శేషారెడ్డి జీవితం ఎంతో ఆదర్శనీయమని జెవివి మండల ప్రధానకార్యదర్శి పుల్లయ్య కొనియాడారు. పట్టణంలోని కామ్రేడ్ సీతాపోలయ్య భవన్‌లో బుధవారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేషారెడ్డి చిత్రపటానికి జనవిజ్ఞానవేదిక, ఆర్ఎంపి వైద్యుల సంఘం, యుటిఎఫ్, సిపిఎం, ఆవాజ్, డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేవీవీ నాయకులు పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఎన్నో సైన్సు ఉద్యమాలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి తోడ్పాటు అందించారన్నారు. జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ స్థాపనలో ఆయన భూమిక వెలకట్టలేనిదన్నారు. సారా వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్యత, ప్రపంచశాంతి ఉద్యమాలలో ఆయన పాల్గొన్నారన్నారు. వైద్యునిగా తెల్లవారుజామున 5గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తన తుదిశ్వాస విడిచేవరకు నిర్విరామంగా వైద్యసేవలు అందించిన గొప్ప వ్యక్తిగా పేర్కొన్నారు. జిల్లాలో ఎంతో మంది యువతకు ప్రజావైద్యశాలలో ఉచితంగా వైద్యం నేర్పించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపిలు, పిఎంపిలుగా పేదలకు సేవలను అందించేందుకు సహకారం అందించారు. జెవివి అధ్యక్షురాలు, శ్రీశైల, జిల్లా కార్యదర్శి ఐ.భాస్కరరావు, కోశాధికారి ఎస్‌కె.రహమతుల్లా, యుటిఎఫ్ నాయకులు కె,నాగిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు గండవరపు శేషయ్య, శాఖ అధ్యక్షులు షేక్ గౌస్, జెవివి ప్రసాద్, తదితరులున్నారు.

In the Court of the I Addl. District Judge : Nellore

I.A.No. 649 / 2023
O.S.No. 30 / 2018

Dampuru Mallikarjuna Reddy - Petitioner/ Plaintiff
Vs
1. **Bodanapu Manikanta**
2. **Pigileti Sarada** - Respondents /Defendants

Notice

To,
R1. **Bodanapu Manikanta,**
S/o Late **Srinivasulu,**
resident of Door No. 26-3-1124/1, Teachers Colony, 2nd Street, Near Ayyappa Swamy Temple, Nellore City.

పై నెంబరున పిటిషనరు / వాది డిస్మిసల్ ఆర్డర్‌ని రద్దు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 9 రూల్ 9 ఆఫ్ సి.పి.సి. ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే25-06-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వి.శంకర నారాయణ, బి.కాం., బి.ఎల్.,
బి.లక్ష్మమ్మ, ఎం.ఎ., బి.ఎల్.,
జి.సుమలత, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.